రక్తదానం ఆపదలో ఉన్నవారికి అండ

సైబరాబాద్‌లో రక్తదాన శిబిరం

సిటీబ్యూరో, అక్టోబర్ 22 (నమస్తే తెలంగాణ): రక్తదానం చేయడం వల్ల ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడుతామని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాశ్ మహంతి అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం హెచ్‌డీఎఫ్‌సీ, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో సైబరాబాద్ పోలీసులు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ రక్తదానం ప్రాముఖ్యతను వివరించారు. సైబరాబాద్ కార్ హెడ్ క్వార్టర్స్‌లో జరిగిన ఈ శిబిరంలో కమిషనర్ అవినాశ్ మహంతి, ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయెల్ డేవీస్‌తో పాటు 464 మంది రక్తదానం చేశారు.

సీఆర్‌పీఎఫ్ పాఠశాలలో బాంబు కలకలం

పాఠశాలకు ఈ- మెయిల్ ద్వారా బెదిరింపులు

విద్యార్థులను క్షేమంగా

ఇంటికి తరలించిన స్కూలు యాజమాన్యం

ఒక్కసారిగా భయాందోళనకు

గురైన జవహర్‌నగర్ ప్రజలు

తనిఖీ చేసిన బాంబు స్క్వాడ్ బృందాలు

చుట్టుపక్కల ప్రాంతాలను

జల్లెడ పట్టిన భద్రతా దళాలు

సీఆర్‌పీఎఫ్ పాఠశాలలో తనిఖీలు చేస్తున్న భద్రతా దళాలు

జవహర్‌నగర్, అక్టోబర్ 22: జవహర్‌నగర్‌లోని సీఆర్‌పీఎఫ్ పాఠశాలలో బాంబు కలకలం రేపింది. సోమవారం రాత్రి 11.44 నిమిషాలకు పాఠశాలలో బాంబు పెట్టినట్టు దుండగులు ఈ- మెయిల్ చేశారు. పోలీసులు, పాఠశాల యాజమాన్యం వివరాల ప్రకారం.. సీఆర్‌పీఎఫ్ పాఠశాల గదుల్లో బాంబులు అమర్చామంటూ దుండగులు మెయిల్ ద్వారా సందేశం పంపారు. మంగళవారం ఉదయం పాఠశాలకు వచ్చిన యాజమాన్యం మెయిల్ చదివి అప్రమత్తమయ్యారు. అప్పటికే పాఠశాలకు చేరుకున్న విద్యార్థులను వెంటనే బస్సులు, ఆటోలలో తమ ఇండ్లకు సురక్షితంగా చేర్చారు. తమిళనాడు డిప్యూటీ సీఎం భార్య పేరుతో దుండగులు నకిలీ మెయిల్ ఐడీని సృష్టించి, స్కూల్లో బాంబు పెట్టామంటూ కలకలం రేపారని పోలీసు వర్గాలు తెలిపాయి. భద్రతా దళాలు బృందాలుగా ఏర్పడి సీఆర్‌పీఎఫ్ క్యాంపస్‌తో పాటు చుట్టుపక్కల పాంతాల్లో కూడా తనిఖీ చేశారని పోలీసులు పేర్కొన్నారు. రాచకొండ సీపీ సుధీర్‌బాబు, మల్కాజిగిరి డీసీపీ పద్మజా, కుషాయిగూడ ఏసీపీ మహేశ్, ఇన్‌స్పెక్టర్ సైదయ్య, ఎస్సైలు ఇద్రీస్ అలీ, రాము నాయక్, సీఆర్‌పీఎఫ్, ఆర్ఏఎఫ్, డీబీ, క్రైం, వివిధ భద్రతా బలగాలు ఈ తనిఖీల్లో పాల్గొన్నాయి.

చిట్టీల పేరుతో రూ.2.65 కోట్ల మోసం.. నిర్వాహకుడి అరెస్టు

సిటీబ్యూరో, అక్టోబర్ 22(నమస్తే తెలంగాణ): చిట్టీల పేరుతో రూ. 2.65 కోట్లు మోసం చేసి, బిచాణా ఎత్తేసిన కుత్బుల్లాపూర్‌కు చెందిన మలినేని సీతారామయ్యను సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం మంగళవారం అరెస్ట్ చేసింది. ఈవోడబ్ల్యూ డీసీపీ కె.ప్రసాద్ కథనం ప్రకారం.. సీతారామయ్య, తన అల్లుడు మురళీకృష్ణ కలిసి స్థానికంగా సోమశేఖర ఫిన్‌కార్ప్ పేరు ఎలాంటి రిజిస్ట్రేషన్ లేకుండా 30 ఏండ్లుగా నెలవారీ చిట్టీలు నిర్వహిస్తున్నారు. స్థానికంగా అందరి నమ్మకాన్ని పొందారు. దీంతో చాలా మంది వీరి వద్ద లక్ష నుంచి రూ. 10 లక్షల వరకు చిట్స్ వేశారు. నిందితులు చిట్స్ పేరుతో పలువురి వద్ద నుంచి రూ. 2,65,94,670 సేకరించారు. జూలై నెలలో చిట్స్ ఆపేస్తున్నామని, మీ వద్ద తీసుకున్న డబ్బు తిరిగి ఇచ్చేస్తామంటూ నమ్మించి అకస్మాత్తుగా ఇల్లు ఖాళీ చేసి అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. బాధితులు సైబరాబాద్ ఈవోడబ్ల్యూ విభాగానికి ఫిర్యాదు చేయడంతో.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఏపీలోని నందిగామ వద్ద ప్రధాన నిందితుడైన సీతారామయ్యను మంగళవారం పోలీసులు అరెస్ట్ చేశారు.

కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) Syndicate
టోలిచౌకి (13018) శాఖ, హైదరాబాద్

స్వాధీనతా ప్రకటన {సెక్షన్ 13(4)} (స్థిరాస్తి కొరకు)

దిగువ సంతకందారు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) (ఇకమీదట సదరు చట్టంగా రిఫర్‌చేయబడును) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన మొత్తం **రూ. 61,79,311.05 (అరవై ఒక్క లక్షల డెబ్బై తొమ్మిది వేల మూడు వందల పదకొండు రూపాయల ఐదు పైసలు మాత్రమే)**లను తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీత: **శ్రీమతి పద్మమ్మ భర్త నక్క ఆశన్న మరియు శ్రీ నక్క ఆశన్న C/O నక్క నర్సయ్య** వారిని కోరుతూ **03-08-2024** తేదీగల డిమాండ్ నోటీసు జారీ చేసినారు. రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సదరు రూల్స్‌లోని రూల్ 8 మరియు 9తో చదువబడు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4) క్రింద తనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించి దిగువ వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు **22 అక్టోబర్ 2024**న స్వాధీనం చేసుకోవడం జరిగిందని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరుపు ఏదేని లావాదేవీలు **రూ. 61,41,011 (అరవై ఒక్క లక్షల నలబై ఒక్క వేల పదకొండు రూపాయలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ మరియు ఇతర పీనల్ చార్జీలు కలిపి సదరు మొత్తం కొరకు కెనరా బ్యాంక్ చార్జ్‌కు లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులోగల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ 8లోని నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతకు తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరణ

L.B.నగర్ సర్కిల్, G.H.M.C. పరిధిలో, రంగారెడ్డి జిల్లా, సరూర్‌నగర్ రెవెన్యూ మండలం, కర్మాన్‌ఘాట్ గ్రామంలోని హనుమాన్‌నగర్ సమీపాన గల, బ్లాక్ నెం.3, వార్డ్ నెం.8లో సర్వే నెం.60 పార్ట్‌లో, ప్లాట్ నెం.30 దక్షిణ భాగం మరియు ప్లాట్ నెం.31పై నిర్మించబడిన మొత్తం ఆవరణలో 450 చ.గజాలలో 49.65 చ.గజాలు లేదా 41.51 చ.మీటర్లు విస్తీర్ణపు భూమి అవిభాజ్య వాటాతో సహా, 1460 చ.అ. (స్టిల్ట్ ఫ్లోర్‌లో ఒక కార్ పార్కింగ్ మరియు కామన్ ఏరియాతో సహా) కలిగిన ''RN AADHVAYA''లో నాలుగవ అంతస్తులో సగంపూర్తయిన ఫ్లాట్ నెం.బి04 యావత్తు, ఆస్తి **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం.30 ఉత్తర భాగం, **దక్షిణం:** 20' వెడల్పు రోడ్, **తూర్పు:** ప్లాట్ నెం.38 మరియు 37, **పడమర:** 30'-00'' వెడల్పు రోడ్. **నాలుగవ అంతస్తు, ఫ్లాట్ నెం.బి04 సరిహద్దులు: ఉత్తరం:** 7'-0'' కారిడార్, మెట్లు, లిఫ్ట్, **దక్షిణం:** ఖాళీ, **తూర్పు:** ఖాళీ, **పడమర:** ఖాళీ.

తేది: 22-10-2024, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్.

కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) Syndicate

కెనరా బ్యాంక్
HO: బెంగళూరు
లీజినల్ ఆఫీస్, హైదరాబాద్ - నార్త్
నెం.3-5-168/1234, 1వ అంతస్తు, శాంతి టాకీస్ ఎదురుగా, నారాయణగూడ, హైదరాబాద్ - 500029

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
[SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(4)]

దిగువ సంతకందారు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54 ఆఫ్ 2002) (ఇకమీదట ''చట్టం''గా రిఫర్ చేయబడుతుంది) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన మొత్తం తిరిగి చెల్లించాల్సిందిగా రుణగ్రహీతను కోరుతూ డిమాండ్ నోటీసు జారీ చేశారు.

రుణగ్రహీత/లు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సదరు రూల్స్‌లోని రూల్ 8 & 9తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించబడిన ఆస్తులను దిగువ సంతకందారు **19.10.2024**న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.
సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరుపు ఏదేని లావాదేవీలు, దిగువ తెలిపిన మొత్తం మరియు దానిపై వడ్డీ మొత్తం కొరకు కెనరా బ్యాంక్ చార్జ్‌కు లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీత/లు మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులోగల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8)లోని నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

1 **రుణగ్రహీత పేరు: 1. మెసర్స్ పానిని అడ్వటైజింగ్ ఎల్ఎల్‌పి,** ప్రాతినిధ్యం వహిస్తున్నవారు దాని భాగస్వాములు, **2. కుమారి తాళ్లూరి వినయ్ భాస్కర్, 3. శ్రీమతి తాళ్లూరి కామేశ్వరి మరియు 4. శ్రీ టి.వి.వి.గోపాల రావు తండ్రి టి.నరసింహ రావు (హామీదారు మరియు తనఖాదారు).**
డిమాండ్ నోటీస్ తేది: 05.08.2024 **బ్రాంచి: MG రోడ్ (0616)**
బకాయి మొత్తం: రూ. 28,22,655.81 ప్లస్ దానిపై వడ్డీ
స్థిరాస్తి వివరము: దీన్ దయాల్ నగర్, సఫిల్‌గూడ, GHMC పరిధి, మల్కాజ్గిరి సర్కిల్ మరియు మండలం, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా (గతంలో రంగారెడ్డి జిల్లా) వద్ద గల RCC రూఫ్ 1000 చ.అ. ప్లింత్ ఏరియాతో 200.00 చ.గజాలు లేదా 167.20 చ.మీ. విస్తీర్ణం సర్వే నెం.317(పార్ట్) మరియు 333 (పార్ట్)లో ప్లాట్ నెం.22పై, నెం.30-266/12/4/1 (PTIN No.1170801262 (పాత నెం.30-15/12) కలిగిన నివాస ఇల్లు యావత్తు, సరిహద్దులు: భూమి సరిహద్దులు: నివాస ఇంటి సరిహద్దులు: ఉత్తరం: 25'-0 వెడల్పు రోడ్, దక్షిణం: పొరుగువారి ఇల్లు, తూర్పు: పొరుగువారి ఇల్లు, పడమర: 25'-0 వెడల్పు రోడ్.

2 **రుణగ్రహీత పేరు: శ్రీమతి శ్రీపతి అరుణ భర్త SK శ్రావణ్ కుమార్ మరియు శ్రీ SK శ్రావణ్ కుమార్, తండ్రి స్వర్గీయ SL కృష్ణారావు**
డిమాండ్ నోటీస్ తేది: 30.07.2024 **బ్రాంచి: జూబ్లీహిల్స్ II (13056)**
బకాయి మొత్తం: రూ. 20,08,772.97 ప్లస్ దానిపై వడ్డీ
స్థిరాస్తి వివరము: వసంతపురి కాలనీ మల్కాజ్గిరి, GHMC మల్కాజ్గిరి సర్కిల్, మల్కాజ్గిరి మండలం, రంగారెడ్డి జిల్లా వద్ద గల 288.87 చ.గజాలు లేదా 241.54 చ.మీ. విస్తీర్ణంలో 110 చ.గజాలు లేదా 91.96 చ.మీ. విస్తీర్ణం, సర్వే నెం.693 మరియు 706లో ప్లాట్ నెం.23, నెం.10-294/3/1/ఎ, కలిగిన నివాస ఇల్లు, సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.23 పార్ట్‌ది ఇం.నెం.10-294/3/1 ఉత్తరం భాగం, దక్షిణం: ప్లాట్ నెం.13, తూర్పు: 20'' వెడల్పురోడ్, పడమర: ప్లాట్ నెం.22.

తేది: 19.10.2024, ప్రదేశం : హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్.

మనసు పడింది.. మనీ దోచింది

చివరకు ప్రియుడి చెంప చెళ్లుమనిపించింది

ప్రియుడి నుంచి రూ.6 లక్షలు తీసుకున్న ప్రియురాలు

పోలీసులకు ఫిర్యాదు చేసిన ప్రియుడు

యూసుఫ్‌గూడ కృష్ణకాంత్ పార్క్ వద్ద ఘటన

వెంగళరావునగర్, అక్టోబర్ 22: 'తియ్యని మాటలెన్నో చెప్పింది.. నీవే లోకమంది.. నీతోనే నా జీవితమంది.. నా గుండె.. నా శ్వాస నీవేనన్న'.. ఆ ప్రియురాలు తన అవసరాల కోసం ప్రియుడిని వాడేసుకుంది. పలు దఫాలుగా రూ.6 లక్షలు తీసుకుంది. పెండ్లి విషయం రాగానే దాటేసింది. ఇచ్చిన డబ్బును అతడు తిరిగి అడగగా.. మాటల యుద్ధం మొదలైంది. ఒకరిపై ఒకరు చేయి చేసుకున్నారు. ఈ ఘటన కృష్ణకాంత్ పార్క్ వద్ద జరిగింది. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం.. వనపర్తికి చెందిన వై.రవీందర్ నాయక్ (24) ఏడాది కిందట గుంటూరులో సీఏ చదివాడు. అక్కడ తన చెల్లెలి స్నేహితురాలైన యువతి (22)తో ఏర్పడిన పరిచయం కాస్తా ప్రేమగా మారింది. తన తండ్రి అనారోగ్యంతో బాధపడుతున్నాడని, వైద్యం చేయించేందుకు డబ్బు సాయం చేయాలని కోరింది. పలు దఫాలుగా ప్రియుడి నుంచి రూ.6 లక్షలు తీసుకుంది. ఉద్యోగ అన్వేషణ చేసుకుంటూ రవీందర్ నాయక్ నగరానికి వచ్చి.. యూసుఫ్‌గూడలో ఉంటున్నాడు. ఆమె నగరంలో ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ అమీర్‌పేటలోని హాస్టల్‌లో ఉంటున్నది. ఆమెకు ఉద్యోగం వచ్చిన సమయం నుంచి నాయక్‌ను దూరం పెట్టసాగింది. దీంతో ఆమెకు ఫోన్ చేసి యూసుఫ్‌గూడ కృష్ణకాంత్ పార్క్ వద్దకు పిలిపించాడు. ప్రేమ లేదు.. పెళ్లి లేదంటూ.. తన మనసులోని మాటను బయటపెట్టింది. తానిచ్చిన డబ్బు తిరిగి ఇవ్వాలని నిలదీశాడు. ఇద్దరి మధ్య మాటామాట పెరగడంతో.. క్షణికావేశంలో ఆమెపై చేయిచేసుకున్నాడు. అంతే ఒక్క క్షణం కూడా ఆమె ఆలోచించకుండా అతడి చెంప చెళ్లుమనిపించింది. అంతటితో ఆగకుండా.. తన స్నేహితులైన దేవరాజ్, తేజ, కార్తికేయ, హిదాయత్ అనే నలుగురిని పార్క్ వద్దకు పిలిపించింది. వారితో నాయక్‌పై దాడి చేయించింది. తీవ్రంగా గాయపడిన అతడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాకీ ఉన్న మాట వాస్తవమేనని, తనను కొట్టడంతో తాను తిరిగి కొట్టానంటూ యువతి కూడా పోలీసులకు ఫిర్యాదు చేసింది. సోమవారం ఇరువురిపై కేసులు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఉద్యోగాలిప్పిస్తానంటూ..

రూ.1.17 కోట్లు స్వాహా

బాధితుల ఫిర్యాదుతో సీసీఎస్‌లో కేసు నమోదు

సిటీబ్యూరో, అక్టోబర్ 22 (నమస్తే తెలంగాణ): తాను కేంద్ర ప్రభుత్వ కాంట్రాక్టర్‌ను.. తన వద్ద చాలా మందికి ఉద్యోగ అవకాశాలున్నాయి.. అంటూ నమ్మించి రూ. 1.17 కోట్లు వసూలు చేసి బిచాణా ఎత్తేసిన ఆర్‌కే గ్రూప్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ యజమాని ఎం.సురేశ్‌తో పాటు అతడి అనుచరులపై సీసీఎస్‌లో మంగళవారం కేసు నమోదైంది. వనపర్తి జిల్లా, వీపనగండ్లకు చెందిన సురేశ్ సికింద్రాబాద్‌లోని చంద్రలోక్ కాంప్లెక్స్‌లో ఆర్‌కే గ్రూప్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో ఒక సంస్థను నిర్వహిస్తున్నాడు. ఈ సంస్థలో ఉద్యోగాలున్నాయంటూ ఓ లోకల్ యాప్‌లో ప్రకటన ఇచ్చారు. ఈ ప్రకటన చూసిన నంద్యాలకు చెందిన షేక్ హుస్సేన్ వలీ సికింద్రాబాద్‌కు వచ్చి సురేశ్‌తో మాట్లాడాడు. ఉద్యోగం ఇప్పిస్తానంటూ సురేశ్ నమ్మించాడు. అతడి మాటలు నమ్మిన హుస్సేన్ వలీ యూపీఐ ద్వారా లక్ష రూపాయలు చెల్లించాడు. నాలుగైదు రోజుల్లోనే జాబ్ ఆఫర్ లెటర్‌తో పాటు గుర్తింపు కార్డును ఇచ్చి తన కార్యాలయంలోనే హుస్సేన్‌ను ఉద్యోగిగా నియమించుకొని, నెలకు రూ. 68,500 జీతానికి ఒప్పందం చేసుకున్నాడు. అతడికి మొదటి నెల జీతం కూడా ఇచ్చాడు. దీంతో హుస్సేన్‌కు నమ్మకం కుదిరింది. మరికొందరికి కూడా ఉద్యోగాలిప్పిస్తానంటూ సురేశ్ నమ్మించాడు. దీంతో హుస్సేన్ తన స్నేహితులు, బంధువులైన 12 మందిని అతడికి పరిచయం చేశాడు. వారంతా కలిసి రూ. 1.17 కోట్లు సురేశ్‌కు ఇచ్చారు. అందరికీ ఆఫర్ లెటర్ ఇచ్చి.. కొన్నాళ్లు వారికి తన సంస్థలోనే శిక్షణ ఇచ్చాడు. అనుమానం రాకుండా కొందరికి జీతాలు సైతం ఇచ్చాడు. చివరకు కార్యాలయానికి తాళం వేసి బిచాణా ఎత్తేశాడు. బాధితులు సురేశ్ స్వగ్రామానికి వెళ్లి అతడి కుటుంబ సభ్యులను కలిశారు. ఆచూకీ కోసం ఆరా తీసినా ఫలితం లేక పోవడంతో సీసీఎస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

సీనియర్ మోస్ట్ ఏఎస్సైలకు నిరాశే..!

ఎస్సైలు కాకుండానే రిటైర్డ్ అవుతామనే ఆవేదన

సిటీబ్యూరో, అక్టోబర్ 22 (నమస్తే తెలంగాణ): పోలీసు శాఖలో సీనియర్ మోస్ట్‌గా పిలవబడుతూ.. రిటైర్డుమెంట్‌కు దగ్గరలో ఉన్న హైదరాబాద్‌లోని కొందరు ఏఎస్సైలకు ఎస్సై సెలక్షన్‌లో తీవ్ర నిరాశే మిగిలింది. అర్హత పరీక్షలో పాసయ్యారు.. శిక్షణ కోసం ఇంటి నుంచి బయలు దేరారు.. సాయంత్రానికి వారు ఎస్సై శిక్షణకు ఎంపిక కాలేదన్న వార్త ఆవేదనకు గురి చేసింది. 1984వ బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుళ్లకు 28 ఏండ్ల తరువాత హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి లభించింది. ఆ తరువాత పదోన్నతి పొంది.. ఆరేండ్లుగా ఏఎస్సైలుగా పనిచేస్తూ .. నాలుగైదు నెలల్లో రిటైర్డుమెంట్ కానున్నారు. ఇలా సిటీ పోలీస్ కమిషనరేట్‌లో సుమారు 20 మంది వరకు ఉంటారు. ఇటీవల ఏఎస్సై నుంచి ఎస్సై పదోన్నతులకు అర్హులైన వారికి అర్హత పరీక్ష నిర్వహించారు. 6వ జోన్ కింద హైదరాబాద్, సైబరాబాద్, సంగారెడ్డి నుంచి పలువురు హాజరయ్యారు. ఇందులో అర్హత సాధించిన వారికి మూడు నెలల శిక్షణ ఇస్తారు. ఇటీవల శిక్షణలో సుమారు 265 మంది పాల్గొనగా.. అందులో 146 మందిని పోస్టులకు ఎంపిక చేశారు. అందులో 84వ బ్యాచ్‌కు చెందిన వారిలో సగానికి సగం శిక్షణకు అర్హత సాధించలేకపోయారు. మంగళవారం ఎంపికైన వారికి శిక్షణ మొదలయ్యింది. తమ కంటే చాలా మంది జూనియర్లు ఉన్నారు.. వారిలో ఇంకా చాలా సర్వీస్ ఉన్నవాళ్లు కూడా తమతో పోటీ పడ్డారని, ఉమ్మడి రాష్ట్రంలో తమకు త్వరగా హెడ్‌కానిస్టేబుల్ పదోన్నతి లభించి ఉంటే.. నేడు ఎస్సైగా రిటైర్డు అయ్యే అవకాశం ఉండేదని వాపోతున్నారు. ఎస్సైగా రిటైర్డు అవుతామనే కల నెరవేరడం లేదని, విధి రాత అలానే ఉందేమోనంటూ తమ ఆవేదనను వ్యక్తం చేశారు.

విద్యార్థులపై ఒత్తిడి తగదు

విద్యా సంస్థల నిర్వాహకుల బుద్ధి మారకపోతే చర్యలు తప్పవు

విద్యార్థిని ఆత్మహత్య నేపథ్యంలో..

మరోసారి బాచుపల్లిలోని నారాయణ బాలికల

జూనియర్ కళాశాలను పరిశీలించిన మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరేళ్ల శారద

దుండిగల్, అక్టోబర్ 22: రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరేళ్ల శారద మరోసారి బాచుపల్లిలోని నారాయణ బాలికల రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలను పరిశీలించారు. గతంలోనే ఈ కళాశాలలో తనిఖీలు నిర్వహించిన శారద.. కళాశాల, వసతి గృహం నిర్వహణపై అక్కడ విధులు నిర్వహిస్తున్న డీన్, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్‌పై ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం విదితమే. అయితే, రెండు రోజుల కిందట జహీరాబాద్‌కు చెందిన అనూష (17) అనే ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి హాస్టల్ గదిలోనే ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన నేపథ్యంలో మరోసారి ఆమె కళాశాలను సందర్శించి తనిఖీలు చేపట్టారు. విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడటం బాధాకరమని తెలిపారు. చదువు విషయంలో అందరి ఐక్యూ ఒకేలా ఉండదని, ఈ విషయంలో అధ్యాపకులు విద్యార్థులపై అధికంగా ఒత్తిడి చేయడం తగదంటూ తాను గతంలోనే చెప్పానని, అయినా ఇక్కడి అధ్యాపకులు అవేవి పట్టించుకోవడం లేదన్నారు. నారాయణ, శ్రీచైతన్య విద్యా సంస్థల నిర్వాహకుల తీరు మారకపోతే కఠిన చర్యలు తప్పవని మరోసారి హెచ్చరించారు. తాను తనిఖీలు చేస్తున్న విషయం సీఎం దృష్టిలో ఉన్నదంటూ తెలిపిన ఆమె.. విద్యార్థి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. తల్లిదండ్రుల తర్వాత పిల్లలను బాగా చూసుకోవాల్సిన బాధ్యత అధ్యాపకులపైనే ఉన్నదని స్పష్టం చేశారు. కార్పొరేట్ రెసిడెన్షియల్ కళాశాలకు సంబంధించి నూతన పాలసీని రూపొందిస్తున్నట్టు తెలిపారు.

గ్రూప్-1 అభ్యర్థులకు బెయిల్

నాంపల్లి కోర్టులు/చిక్కడపల్లి, అక్టోబర్ 22 (నమస్తే తెలంగాణ): చిక్కడపల్లి పోలీసులు నమోదు చేసిన కేసులో మనోరంజన్ కోర్టు ప్రాంగణంలోని 5వ ప్రత్యేక జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ మంగళవారం గ్రూప్-1 అభ్యర్థులకు బెయిల్ మంజూరు చేశారు. ఈ కేసులో ఉన్న అనుములపురి జనార్దన్, నానావత్ రవి రాథోడ్, ఎల్.సురేశ్, ఎం.దామోదర్‌రెడ్డిని అరెస్టు చేసిన పోలీసులు కోర్టు ఎదుట హాజరుపర్చారు. సీపీ యాక్టు 70బీ, 71, 21, 76 సెక్షన్లు విద్యార్థులకు వర్తించవని, రిమాండ్‌కు తరలించరాదని న్యాయవాది లక్ష్మణ్ కోర్టుకు వాదనలు వినిపించారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో 29తో బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు అన్యాయం జరుగుతున్నదని ఆందోళన చేశారని, అనవసరంగా సెక్షన్లను జోడించి ఎఫ్ఐఆర్ నమోదు చేశారన్నారు. న్యాయవాది వాదనలను ఏకీభవించిన కోర్టు.. ఒక్కొక్కరికీ రూ. 5 వేల చొప్పున జమానత్ విధిస్తూ.. కోర్టుకు సమర్పించాలని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. నలుగురి తరపున జమానత్‌లను కోర్టుకు సమర్పించడంతో విడుదలయ్యారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PEST CONTROL

★**KS పెస్ట్ కంట్రోల్ టేర్మిట్: 10** సం।।ల గ్యారంటీ, చెదలు, బొద్దింకలు, నల్లులు, బల్లులు, కిచెన్ జెల్ రీజనబుల్ ధరల్లో. 9494914020, 8686101598. **NT-335089**

GOLD FINANCE

★**మీ బంగారం బ్యాంకుల్లోగానీ,** మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. **NT-335088**

INSURANCE

★**Become an Life Insurance Advisor** with TATA-AIA. Work from anywhere 100% Digitally. Unlimited Income, Growth & International Trips Every Month. Part Time / Full Time. Call / WhatsApp: 9505931826. **NT-338861**

OLD AGE HOME

★**వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు,** లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 8074327715. **NT-334825**

VEHICLE FOR SALE

★**M/s IndusInd Bank Ltd. Vehicle for Sale** as is where condition through Open Auction Commercial Vehicle 1) TS12UE0573-AL2518/2017 Model, 2) TS30T4149-Tata 3718/2018. Ph: 9347587666. **NT-331792**

PLOT FOR SALE

★**గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర** గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 9666607146. **NT-338784**

PLOT FOR SALE

★**దసరా/దీపావళి స్పెషల్ ఆఫర్: శ్రీశైలం హైవే** మెయిన్ రోడ్‌లో కందుకూర్ దగ్గర HMDA అప్రూవల్ లేఔట్ ఓపెన్ ప్లాట్లు & All Devp. విల్లాస్ కలవు. పోచారం దగ్గర HMDA లేఔట్. Ph: 7095344396. **NT-335076**

WANTED

★**రియల్ ఎస్టేట్ రంగంలో అభివృద్ధి** పథంలో దూసుకుపోతున్న ప్రముఖ కం।।లో మార్కెటింగ్ చేయుటకు M/F కావలెను. జీతం+కమీషన్. 9700021777. **NT-335095**

★**రియల్ ఎస్టేట్ రంగంలో అభివృద్ధి పథంలో** దూసుకుపోతున్న ప్రముఖ కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు M/F కావలెను. శాలరీ + కమీషన్, ఫ్రీ ట్రైనింగ్ (Freshers Only): 9391184511. **NT-339356**

★**ప్రైవేట్ ఆఫీసులలో, షాపింగ్ మాల్స్‌లలో, వివిధ** సంస్థలు మరియు కంపెనీలలో పని చేయుటకు కనీసం టెన్త్/ఇ